ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జయశంకర్ భూపాలపల్లి
5
ములుగు
గురువారం 15 ఫిబ్రవరి 2024





మామిడాకులు, ఆనపకాయ, కోడిపిల్లతో కట్టిన తోరణం

రక్షా తోరణం కట్టిన అనంతరం కల్లు, పానకం ఆరబోస్తున్న వడ్డెలు

- మహాజాతరలో ముఖ్యఘట్టాన్ని నిర్వహించిన వడ్డెలు
- వనదేవతల పూజాసామగ్రిని శుద్ధి చేసిన పూజారులు
- సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు మందిరాల వద్ద పూజలు

ద్వార బంధనాలు.. రక్షా తోరణాలు

మేడారంలో ఘనంగా మండమెలిగే పండుగ

భక్తి పారవశ్యం..

మేడారం మహాజాతరలో ముఖ్యఘట్టమైన మండమెలిగే పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ, ఏటూరునాగారం మండలంలోని గోవిందరాజులు, గంగారం మండలం పూనుగొండ్లలోని పగిడిద్దరాజు పూజామందిరాల్లో వడ్డెలు (పూజారులు) ఈ వేడుకను ఆదివాసీ సంప్రదాయంలో చేయగా.. వారి కుటుంబసభ్యులు దేవాలయాలను శుద్ధిచేసి అలుకుపూతలు, మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం డోలు వాయిద్యాలతో గ్రామ పొలిమేరకు చేరుకొని గ్రామదేవతలకు జలాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. దుష్టశక్తులు పొలిమేర దాటి ఊరిలోకి ప్రవేశించకుండా ద్వారస్తంభాలు ఏర్పాటు చేసి.. మామిడాకులు, నల్లకోడి, ఆనపకాయలతో రక్షాతోరణాలు కట్టారు. పానకం, కల్లు, మద్యం ఆరబోశారు. వనదేవతల గద్దెల వద్ద ప్రధాన పూజారులు రాత్రి జాగరణ చేశారు. ఇక మేడారానికి భక్తుల రాక మరింత పెరగనుండగా.. బుధవారం సుమారు 50 వేల మంది దర్శించుకున్నట్టు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. అలాగే ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే మహాజాతర కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. - మేడారం



భక్తులతో కిక్కిరిసిన గద్దెల ప్రాంగణం

వివరాలు 7లో..

మహాజాతరకు రండి

శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డికి మంత్రి సీతక్క ఆహ్వానం



శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 14: శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క బుధవారం కలిశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరకు రావాలని కోరారు. హైదరాబాద్‌లోని సుఖేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆహ్వానపత్రికతోపాటు జ్ఞాపికను అందజేశారు.

మేడారం ట్రస్ట్‌బోర్డు ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం

ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుమన్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 14: ఆదివాసీలను విస్మరించిన మేడారం ట్రస్ట్‌ బోర్డు ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మేడారం మహాజాతర ట్రస్టుబోర్డులో ఆదివాసీలనే నియమించాలని డిమాండ్ చేశారు. జాతర ట్రస్టుబోర్డును గిరిజనులతోనే నియమిస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పి సీతక్క అనంతరం ఆ విషయాన్ని విస్మరించారని అన్నారు. పైగా సేవాలాల్ జయంతి రోజే కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనుండటం ఆదివాసీల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శించారు.

గిరిజనేతరులను తొలగించాలి

తాడ్వాయి : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర ట్రస్టుబోర్డులో గిరిజనేతర డైరెక్టర్లను తొలగించాలని గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ట్రస్టుబోర్డులో గొట్టు, గోత్రాలు కలిగిన ఆదివాసీలను డైరెక్టర్లుగా నియమించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మనువాద బ్రాహ్మనిజం, ఎండోమెంటు, దేవాదాయ శాఖలు చేరి ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలను కించపరుస్తున్నాయని ఆరోపించారు.

కాళేశ్వరంలో వసంత పంచమి



కాళేశ్వరంలో అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న అర్చకులు

మహదేవపూర్, ఫిబ్రవరి 14: మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి అనుబంధ మహా సరస్వతీ అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఆలయ ఈవో మహేశ్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, శ్యాం సుందర్ దేవ్దా తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లకు స్థానచలనం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బదిలీలు

భూపాలపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 14: జిల్లాలో పలువురు తహసీల్దార్లకు స్థానచలనం, పోస్టింగ్‌లు ఇస్తూ కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ప్రకటించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగాయి. కుమరభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి బదిలీ అయిన ప్రహ్లాద్‌ను చిట్యాల తహసీల్దార్‌గా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి బదిలీ అయిన వీరభద్రాన్ని గోరికొత్తపల్లికి నియమించారు. జగిత్యాల జిల్లా నుంచి టేకుమట్ల తహసీల్దార్‌గా విజయలక్ష్మి బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి బదిలీ అయిన హెచ్.రంగాకు భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పోస్టింగ్ ఇచ్చారు. గోరికొత్తపల్లి తహసీల్దార్‌గా ఉన్న రవికుమార్‌ను మల్హర్‌కు బదిలీ చేశారు.

ములుగు జిల్లాలో పలువురు రెవెన్యూ అధికారులు..

ములుగు : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలువురు రెవెన్యూ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక తహసీల్దార్‌గా పనిచేస్తున్న డి.వీరభద్ర ప్రసాద్ ములుగుకు జిల్లాకు బదిలీ అయ్యారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె.రవీందర్ మహబూబాబాద్ జిల్లాకు, వరంగల్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ జి.సదానందం ములుగు జిల్లాకు బదిలీ అయ్యారు. అదేవిధంగా వెంకటాపురం(నూగూరు) తహసీల్దార్ ఎస్.సమ్మయ్యను ములుగు కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.

బాధ్యతలు స్వీకరించిన డీపీవో, డిప్యూటీ సీఈవో

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఫిబ్రవరి 14: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నారాయణరావు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాహితీమిత్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో ఇక్కడ డీపీవోగా పనిచేసిన ఆశాలత పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. జడ్పీ డిప్యూటీ సీఈవో పని చేసిన రఘువరన్ నాలుగు నెలల క్రితం జగిత్యాలకు బదిలీ అయ్యారు. ఆ పోస్టు ఖాళీగా ఉండగా సాహితీ మిత్ర బదిలీపై వచ్చారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డీపీవోకు జడ్పీ డిప్యూటీ సీఈవోకు ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రావిటీ కెనాల్‌లో వన్యప్రాణి మృతి



జింకను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి

మహదేవపూర్, ఫిబ్రవరి 14: కాళేశ్వరం సమీపంలోని లక్ష్మీపంప్ హౌస్ నుంచి సరస్వతీ బ్యారేజీకి నీటిని తరలించే గ్రావిటీ కాల్వలో పడి జింక మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కాల్వలో జింక పడిందనే విషయాన్ని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న ఫారెస్టు అధికారులు ప్రశాంత్, తాజొద్దీన్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దానిని బయటకు తీశారు. పశువైద్యాధికారి మల్లేష్ పరిశీలించగా అప్పటికే జింక మృతి చెందిందని నిర్ధారించారు. జింకను ఫారెస్టు అధికారులు, సిబ్బంది అటవీ ప్రాంతంలో ఖననం చేశారు.

మునిసిపల్ కమిషనర్‌గా రాజేశ్వర్



భూపాలపల్లి మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్

భూపాలపల్లిటౌన్, ఫిబ్రవరి 14: భూపాలపల్లి మునిసిపల్ కమిషనర్‌గా టి.రాజేశ్వర్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి ఎంపీడీవో పనిచేసిన అనిల్‌కుమార్‌కు మునిసిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించగా ఆయన కొంత కాలం పనిచేశారు. ఇటీవల అనిల్ కుమార్ హనుమకొండకు బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో రాజేశ్వర్‌ను నియమించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మునిసిపల్ కమిషనర్‌గా ఉన్న ఆయన భూపాలపల్లికి బదిలీ అయ్యారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీల రద్దు



వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఫైల్)

- వరంగల్ రీజియన్ పరిధిలో 48 పాలకవర్గాలకు ఉత్తర్వులు
- మిగిలిన వాటికి గతంలోనే ముగిసిన పదవీ కాలం
- పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా అధికారులు

వరంగల్‌టౌన్, ఫిబ్రవరి 14: రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాలను రద్దు చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వరంగల్ రీజియన్ పరిధిలో ఉన్న 110 వ్యవసాయ మార్కెట్లలో ఇప్పటికే 62 కమిటీలు రద్దు కాగా, మిగిలిన 48 మార్కెట్ల పాలకవర్గాలు ఇపుడు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 198 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమించేందుకు మార్గం సుగమం అయింది. ఆ మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నాహాలు చేసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే పాలకవర్గాలు రద్దు కావడంతో పాలనపరమైన ఇబ్బందులు తలెత్తకుండా మార్కెటింగ్‌శాఖ అధికారులను పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. సెలక్షన్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు జేడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా, స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కమిటీలకు డీడీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా అంతకంటే దిగువస్థాయి మార్కెట్ కమిటీలకు డీఎంవోలను పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా ప్రభుత్వం నియమించింది.

రద్దయిన మార్కెట్ కమిటీలు ఇవే...

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, కొడకండ్ల, మహబూబాబాద్, కాటారం, చిట్యాలతో పాటు ఖమ్మం, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో కొన్ని మార్కెట్ కమిటీల పాలకవర్గాలు రద్దయ్యాయి.

కాంగ్రెస్ నాయకుల్లో ఆశలు

రద్దయిన మార్కెట్ కమిటీలు తమ చేతికి చిక్కనున్న నేపథ్యంలో ఆయా మార్కెట్ల పరిధిలోని కాంగ్రెస్ నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తమ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కష్టపడి పనిచేసిన నాయకులు తమకు నామినేటెడ్ పదవి కావాలని ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్ మంత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్న దగ్గర వారి పరిధిలో ఉన్న మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను ఏర్పాటు చేసుకునేందుకు నేరుగా ప్రతిపాదనలు పంపించే అవకాశం ఉండగా.. ఇతర పార్టీ ఎమ్మెల్యేలున్న చోట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మార్కెట్ కమిటీల పాలకవర్గాలకు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించే అవకాశం ఉంది. ఇప్పటికే ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు ముఖ్య నాయకులు పోటీ పడుతుండగా కొందరు కనీసం పాలకవర్గంలో సభ్యుడిగానైనా అవకాశం కల్పించాలని స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, ఇన్‌చార్జ్ మంత్రులను వేడుకుంటున్నారు.

మార్కెట్‌కు మూడు రోజుల సెలవులు

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 14: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడో రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి సంగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న దేశ వ్యాప్త సమ్మెను పురస్కరించుకుని సెలవు, శనివారం వారాంతపు సెలవు, ఆదివారం సాధారణ సెలవు తిరిగి సోమవారం మార్కెట్లో యథావిధిగా క్రయ విక్రయాలు జరుగుతాయని వెల్లడించారు.

యువకుడి దారుణ హత్య

- కుటుంబ కలహాల నేపథ్యంలో హతమార్చిన అత్తింటివారు
- వరంగల్ నగరం రంగశాయిపేటలో ఘటన






సంఘటన స్థలంలో దుట్ట శ్రీనివాస్ మృతదేహం, శ్రీనివాస్ (ఫైల్)

కరీమాబాద్, ఫిబ్రవరి 14: భార్యాభర్తల మధ్య ఏర్పడిన కలహాలు ఆ యువకుడి హత్యకు దారితీశాయి. భార్య తనను విడిచివెళ్లిపోవడానికి అత్తింటివారే కారణమని కక్ష పెంచుకున్న అతడు.. తరచూ భార్యతోపాటు తమపై సోషల్‌మీడియాలో అనుచిత పోస్టులు పెడుతుండటాన్ని జీర్ణించుకోలేకపోయిన అత్తింటివారు అతడిని దారుణంగా హతమార్చారు. మంగళవారం అర్ధరాత్రి వరంగల్ రంగశాయిపేటలో జరిగిన ఈ సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. వరంగల్ రంగంపేట ప్రాంతానికి చెందిన దుట్ట శ్రీనివాస్(32)కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి రంగశాయిపేట ప్రాంతానికి చెందిన హమాలీ పనిచేసే బజ్జూరి రమ్యతో 2015లో వివాహమైంది. పెళ్లయిన ఏడాదికే వారి మధ్య మనస్పర్థలు రావడంతో ఎనిమిదేళ్లుగా విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో అత్తింటివారిపై కక్ష పెంచుకున్న శ్రీనివాస్ సోషల్ మీడియాలో

మిగతా 8వ పేజీలో...

బీజేపీ పాలనలో కార్మిక హక్కులు నిర్వీర్యం

అఖిలపక్ష నాయకులు



విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు

కాకతీయఖని, ఫిబ్రవరి 14: కేంద్రంలోని బీజేపీ పాలనలో కార్మిక హక్కులు నిర్వీర్యమవుతున్నాయని అఖిలపక్ష నేతలు విమర్శించారు. భూపాలపల్లిలోని కొమరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాయిలు, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించిన కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీల వంటి బడా పెత్తందారులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన ఈనెల 16న దేశ వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో కార్మికవర్గం, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు దేవన్, మధు, సతీష్, రాజయ్య, రవీందర్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

A VI ANAND FANTASY
From the Director of

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.15,6.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
		ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్: రాధిక ఎ/సి - వరంగల్, PVR ఎస్2 - వరంగల్, అమృత 70 - హన్మకొండ, శ్రీదేవి - హన్మకొండ, ఐశ్వర్య - [illegible], దేవి - జనగాం, జయశ్రీ - నర్సంపేట్, ఊర్వశి - భూపాలపల్లి, జయా డీలక్స్ - పరకాల, MRR అశ్విని - తొర్రూరు, లక్ష్మి ఎ/సి - మర్రిపెడ, తిరుమల ఎ/సి - ములుగు, భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం: శ్రీ తిరుమల - ఖమ్మం, పూర్ణ - కొత్తగూడెం, సాయి బాలాజీ - సత్తుపల్లి, సత్యభాస్కర్ - మణుగూరు, కళాంజలి - ఇల్లందు, శాంతి ఎ/సి - మధిర, లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట, ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్: మమత 70 - కరీంనగర్, ప్రతిమ - కరీంనగర్, శ్రీనివాస - కరీంనగర్, శ్రీనివాస - గోదావరిఖని, బాలాజీ - జగిత్యాల, విమల్ ఎ/సి - సిరిసిల్ల, సంగీత ఎ/సి - పెద్దపల్లి, శ్రీ రామ సినిమాస్ - సుల్తానాబాద్, SR శ్రీనివాస - మంథని, లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి, లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల, అన్నపూర్ణ - హుజూరాబాద్, మురళి డీలక్స్ - జమ్మికుంట, శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్: విజయ్ - నిజామాబాద్, గీతా - నిజామాబాద్, PVR వేణుమాల్ - నిజామాబాద్, PVR సినిమాస్ - ఆర్మూరు, వి. శాంతి - కామారెడ్డి, వెంకటేశ్వర - బోధన్, మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్: తిరుమల - మహబూబ్‌నగర్, వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, రామకృష్ణ - షాద్‌నగర్, శ్రీరామ 70 - వనపర్తి, మల్టీప్లెక్స్ - గద్వాల్, మనోహర్ 70 - నారాయణపేట్, శ్రీ సాయిరాం - అచ్చంపేట్, రవి 70 - నాగర్‌కర్నూలు, పరమేశ్వరి - కొత్తకోట, అశోక 70 - కల్వకుర్తి, శివసాయి ఎ/సి - ఐజా, వెంకటేశ్వర - అమనగల్, దేవి 70ఎంఎం - జడ్చర్ల, వనయాంబ - ముక్తిపాడు, రాఘవేంద్ర - మక్తల్

నల్గొండ: నటరాజ్ - నల్గొండ, వెంకటేశ్వర - మిర్యాలగూడ, విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ, సత్య ఎ/సి - సూర్యాపేట, తిరుమల - సూర్యాపేట, GHR కాంప్లెక్స్ - కోదాడ, విష్ణురామ్ సినిమాస్ - కోదాడ, వసుంధర - భువనగిరి, మల్లేశ్వరి - తిరుమలగిరి, వెంకటేశ్వర - నకిరేకల్, సాయిబాబా - హుజూర్‌నగర్, మనోజ్ 70 - దేవరకొండ, అచ్చిరెడ్డి - హాలియా

శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్: మహేశ్వరి - ఆదిలాబాద్, జెమిని - మంచిర్యాల, తిరుమల - నిర్మల్, బాలాజీ - బెల్లంపల్లి, మహానంద - లక్సెట్టిపేట్

మెదక్: సినీమ్యాక్స్ - మెదక్, వెంకటేశ్వర - సిద్దిపేట, నటరాజ్ - సంగారెడ్డి, జ్యోతి - సదాశివపేట్, మోహన్ - జహీరాబాద్, సంతోష్ ఎ/సి - గజ్వేల్


రంగారెడ్డి: సినీమ్యాక్స్ - వికారాబాద్, శ్రీ తిరుమల - తాండూరు, శ్రీభవాని ఎ/సి - పరిగి, వేంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్: పూర్ణిమ - రాయచూర్, మురళీ - రాయచూర్, కనకదుర్గ - గంగావతి, కూడ్లి సంగమేశ్వర - సింధనూర్, అపర్ణ 70ఎంఎం - మాన్వి, లక్ష్మి వెంకటేశ్వర - దేవదుర్గ

కేయూ బీఈడీ మొదటి సెమిస్టర్ ఫీజు గడువు 21

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 14: కాకతీయ యూనివర్సిటీ బీఈడీ రెగ్యులర్ మొదటి సెమిస్టర్ ఫీజులను ఫిబ్రవరి 21 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించుకోవాలని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, డాక్టర్ చాడ రాధికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.250 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 23 వరకు గడువు ఉందని తెలిపారు. రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూమెంట్ అభ్యర్థులందరూ ఫీజులు చెల్లించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,6.20,9.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.40,7.35,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.30,4.15,7.25,10.40	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.35,4.40,7.45,10.40

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.25,4.40,7.45,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.35	ఏషియన్ రాధిక - కాప్రా 10.20,7.45,10.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20,7.05,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.35,7.45,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.15,7.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.20,4.40,7.35,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.05,10.25	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.40
PVR గలేరియా - పంజాగుట్ట 12.50,7.00,10.50	సినిమాస్ - బాలానగర్ 2.00,6.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 6.40,10.00	సినిమాస్ - చందానగర్ 2.00,6.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 3.25,7.40,10.35	లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.50,7.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.10,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.50,7.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.00,7.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20,7.30	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,7.00,10.30
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 1.10,7.05	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.15,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.10,10.10	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,10.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.45,7.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,4.40,4.40,10.45
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.35,6.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.00,6.40	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.50,6.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,4.40,11.10	మూవీమ్యాక్స్ - మౌలాలి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,7.35	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.10,7.30	
సుధా - శాలిబండ 3.00,7.15	
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.30,4.50,10.00	
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.35,4.40,7.40,10.35	

శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 9.30pm		

PVR ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	GHR కాంప్లెక్స్ - కోదాడ
జెమిని ఎ/సి - వరంగల్	PVR వేణుమాల్ - నిజామాబాద్	విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	PVR సినిమాస్ - ఆర్మూరు	నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
సాయిరాం ఎ/సి - ఖమ్మం	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	SVC గోల్డ్ - మంచిర్యాల
సాయికృష్ణ - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70ఎంఎం - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	లక్ష్మి 70ఎంఎం - తాండూరు
రాజేష్ - గోదావరిఖని	రాఘవ ఎ/సి - మిర్యాలగూడ	మురళి - రాయచూర్
దుర్గ ఎ/సి - జగిత్యాల	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	స్టార్ సినిమాస్ - సింధనూర్
నటరాజ్ 70 - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP

RS PRAVEEN KUMAR BIOPIC

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

PVR గలేరియా - పంజాగుట్ట 7.20pm (ప్రీమియర్ షో)
శుక్రవారం నుండి: 10.10am


PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ఎస్2 ఎ/సి - వరంగల్	రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్	శ్రీనివాస ఎ/సి - కర్నూల్	సూర్య క.వుం - సికొండ
తిరందాజ్ ఎ/సి - కరీంనగర్	మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం	శ్రీవెంకటేశ్వర 70 - గుమ్మడిదల	ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
వేణు మాల్ - నిజామాబాద్	వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్	వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్	లక్ష్మి థియేటర్ - మాల్

PRAVEEN IPS MOVIE TEAM 9989522999

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm


ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX ఎం.పి మాల్ - కాచిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోవు - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మూవీమ్యాక్స్ - మౌలాలి

రామలక్ష్మణ్ 70 - వరంగల్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	శ్రీనివాస 70 ఎంఎం - సత్తుపల్లి	వెంకటరమణ 70 - జడ్చర్ల
తిరందాజ్ 70 - కరీంనగర్	భువనేశ్వరి 70ఎంఎం - ఐజా	శ్రీనివాస 70ఎంఎం - ఆమనగల్	మార్కండేయ 70ఎంఎం - సికొండ
రంగ 70 ఎంఎం - వనపర్తి	సీతారామ 70ఎంఎం - ఇల్లందు	బృందావన్ 70ఎంఎం - ఆర్మూర్	హాలీవుడ్ 70ఎంఎం - జమ్మికుంట

BHAVANI FILMS 9848028739

వాలెంటైన్స్ డే స్పెషల్

నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00,1.00,2.30,6.30,9.30	సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 8.00,2.15,6.00	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.45,2.45,6.45	మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.15,2.30
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,11.20,2.30	BRహైటెక్ 70 - మాదాపూర్ 8.00am
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 9.30pm	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00am	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 8.00am
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	విజేత 70ఎంఎం - బోరబండ 8.00am
స్వప్న 70 - కాటెదాన్ 2.15pm	భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
	సాయిరంగ 70 - మియాపూర్ 7.30am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 6.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 9.45,9.50,10.00,12.50,4.05	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.50pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,7.45,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 12.00,7.05	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.20pm	సినిమాస్ - బాలానగర్ 12.00,10.20
PVR గలేరియా - పంజాగుట్ట 10.50pm	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30am	సినిమాస్ - చందానగర్ 12.00,10.20
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40pm	సుధా - శాలిబండ 3.50pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 12.15,7.05	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.05,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 12.35,10.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.25,4.30,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,2.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 12.20pm	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.25,4.35,7.45	షా షహెన్‌షా - చింతల్ 8.00,2.45
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 9.50,10.55		లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 7.45,8.00,8.10,11.25,9.40

SRIMATHA CREATIONS RELEASE 9396820630

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05am	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am

సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR గలేరియా - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	PVR ఎస్2 నోవు - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి

PVR ఎస్2 70ఎంఎం - వరంగల్	శ్రీనివాస ఎ/సి - ఆమనగల్	సత్యనారాయణ - చెందూరు
వేణు మాల్ ఎ/సి - నిజామాబాద్	శ్రీసాయి డీలక్స్ - నర్సాపూర్	మోహన్ ఎ/సి - కె.సముద్రం

SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

BLASTING BLOCKBUSTER **నేడే** చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.30,12.00,12.50,4.10,6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,12.45,3.55,7.05,10.15	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20,7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.00,1.10,4.30,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,4.30,7.50,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.20,4.00,4.40,7.20,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.25,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.20,4.30,7.35,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,12.05,1.25,4.10,7.00,7.40,11.00	సుధా - శాలిబండ 10.00,1.15,4.30,7.45,11.05	మూవీటైమ్ - అమీర్‌పేట 10.10,1.00,4.00,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.10,4.30,7.50,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.30,7.50,11.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.00,2.00,5.00,8.00,11.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.20,3.50,7.10,7.40,10.30,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 10.10,1.00,4.00,7.00,10.30
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.20,3.50,4.40,7.10,10.30	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.25,4.30,7.40,10.45	టివోలి - సికింద్రాబాద్ 10.20,1.25,4.30,7.40,10.50
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.05,12.25,4.05,7.40,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.20,1.25,4.30,7.35,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.10,1.10,4.20,7.35,10.45
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.25,4.10,7.40,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.10,1.15,4.20,7.25,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 10.05,1.25,4.05,7.40,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.20,1.25,4.30,7.35,10.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,3.00,4.10,7.30,10.00,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,1.30,4.30,7.35,10.45	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.40,6.15,9.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.30,12.40,4.00,7.20,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.15,1.20,4.25,7.30,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.00,12.15,3.30,6.45,10.00
		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30

భ్రమరాంబ - కూకట్‌పల్లి 2.30,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - తుప్రాన్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.15,9.15	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 ఎంఎం - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
			శివరంజని 70 - ఇస్నాపూర్

GLOBAL CINEMAS LLP

నేడే చూడండి
MASSIVE RESPONSE



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 2.45,6.15	తాళ్ళూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15

SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.05	నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.35,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00	సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,7.45,11.00	అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.05,7.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,4.20,7.35,11.00	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00
గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,7.35,10.50	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.40,10.55	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,12.45,7.20,10.35	ఏషియన్ సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30	స్కై మాల్ - సనత్‌నగర్ 11.00,5.00,10.30
పివిఆర్ - ముసారాంబాగ్ 1.10,7.35,10.40	ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.40,10.55	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,7.35,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఎస్2 నోవు - మల్లాపూర్ 10.00,4.20,7.35,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.10,7.45,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.45,7.45,10.45	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,7.35,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.15,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.15,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,7.20,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35

పంపకాలకు వేళాయే!

- ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు
- 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు
- తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11,356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరిసమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణ భవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

- పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

- మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు
- జీహెచ్ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో తిష్టవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

- ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన 36 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ద్వార బంధనాలు.. రక్షాతోరణాలు

• మేడారంలో ఘనంగా మండమెలిగే పండుగ • మహాజాతరలో ముఖ్యఘట్టాన్ని నిర్వహించిన వడ్డెలు

మేడారం, ఫిబ్రవరి 14: మహాజాతరకు ముందు మేడారంలో ప్రధాన ఘట్టమైన మండమెలిగే పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా సామగ్రిని శుద్ధి చేశారు. వనదేవతల గద్దెలను అలికి ముగ్గులు వేశారు. మేడారం గ్రామానికి వనదేవతల వడ్డెలు (పూజారులు) ద్వారబంధనాలు, రక్షా తోరణాలను కట్టారు. గ్రామ దేవతలకు పూజలు చేశారు. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ, ఏటూరునాగారం మండలంలోని గోవిందరాజులు, గంగారం మండలం పూనుగొండ్లలోని పగిడిద్దరాజు పూజా మందిరాల్లో ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో ఈ వేడుకలను నిర్వహించారు.

ప్రధానంగా జాతర జరిగే మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయాలను పూజారులు, కుటుంబ సభ్యులు శుద్ధిచేసి అలుకు పూతలు, మామిడి తోరణాలతో అలంకరించారు. డోలు వాయిద్యాలతో గ్రామ, పొలిమేర దేవతల వద్దకు చేరుకొని జలాభిషేకాలు చేసి నూతన వస్త్రాలు సమర్పించారు. పసుపు, కుంకుమలిచ్చి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించారు. ఊరికి ఇరువైపులా ద్వారస్తంభాలు ఏర్పాటు చేసి.. దుష్టశక్తులు పొలిమేర దాటి లోపలికి ప్రవేశించకుండా మామిడాకులు, నల్లకోడి, ఆనపకాయలతో రక్షాతోరణాలు కట్టారు. కల్లు, మద్యం ఆరబోశారు. వనదేవతల గద్దెల వద్ద ప్రధాన పూజారులు రాత్రి జాగరణ చేసి.. 10గంటల తర్వాత దర్శనాలను నిలిపేసి దేవతలకు యాటపోతులను నైవేద్యంగా సమర్పించారు. తెల్లవారుజామున ఇళ్లకు చేరుకున్నారు.

మండమెలిగే పండుగ జరిగిన సరిగ్గా వారంరోజులకు ఈనెల 21న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకోవడంతో మహాజాతర ప్రారంభమవుతుంది. 22న సమ్మక్క గద్దెకు రావడంతో మహాఘట్టం ఆవిష్కృతమవుతుంది. 23న మొక్కుల సమర్పణ, 24న దేవతలను వనప్రవేశం చేయించడంతో జాతర ముగుస్తుంది. మండమెలిగే పండగ జరిగిన మరుసటిరోజు నుంచి మేడారానికి భక్తుల రాక పెరుగుతుంది. కానీ ఇప్పటికే లక్షల మంది వనదేవతలను దర్శించుకుని ముందస్తు మొక్కులు చెల్లించారు. బుధవారం సుమారు 3లక్షల మంది దేవతలను దర్శించుకున్నట్టు అధికారులు అంచనా వేశారు. ఇక భక్తులకు రవాణా ఇబ్బందులు ఎదురవకుండా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడిపిస్తోంది.



మండమెలిగే పండు సందర్భంగా మేడారం సమ్మక్క - సాలరమ్మ ఆలయ ప్రధాన ద్వారం సమీపంలో రక్షా తోరణాలు కడుతున్న వడ్డెలు



మండమెలిగే పండు సందర్భంగా మేడారం గ్రామంలోని బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్థులు, వడ్డెలు

తెల్లవారుజామున నుంచే..

మేడారం పూజారులు కుటుంబ సభ్యులు సహా తెల్లవారుజామున లేచి ఇళ్ల వాకిలి శుద్ధి చేసుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ గుడిలను శుద్ధి చేశారు. గ్రామంలో బొడ్రాయిని పవిత్ర జలాలతో శుద్ధి చేసి పసుపు కుంకుమలతో అలంకరించారు. పూజలు చేసి దీపదూప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వనదేవతల మందిరాల్లో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసి డోలు వాయిద్యాల నడుమ దీపదూప, పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, యాట మొక్కులను సమర్పించారు.

ద్వారతోరణాల ఏర్పాటు

మహాజాతరకు ముందుగా గ్రామానికి తూర్పు, పడమర ప్రవేశ మార్గాల్లో బూరుగు కర్రలకు పసుపు, కుంకుమలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మామిడి తోరణాలకు ఉల్లిగడ్డ, కోడిపిల్ల, కత్తి(దిష్టి తగలకుండా) కట్టారు. ధ్వజస్తంభాలను నిలిపి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోకి ఎలాంటి దుష్ట శక్తులు రాకుండా ద్వారబంధం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఘట్టంతో ఉదయం పూజలు ముగిశాయి. అనంతరం రాత్రి సమయంలో సమ్మక్క ప్రధాన పూజారి (వడ్డె) కృష్ణయ్యతో కలిసి పూజారులు పసుపు, కుంకుమలు తీసుకుని బుర్ర కొమ్ములతో శబ్దాలు చేస్తూ డోలు వాయిద్యాల నడుమ సమ్మక్క గద్దెపైకి చేరుకున్నారు. గద్దెలపై పసుపు, కుంకుమలు పెట్టి విద్యుద్దీపాలను ఆర్పివేసి చిమ్మచీకట్లలో రహస్య పూజలు నిర్వహించారు. గద్దెల ప్రాంగణంలోనే రాత్రంతా చేశారు. సమ్మక్క, సారలమ్మల పూజారులు ఆనవాయితీగా శాక, (కల్లు) ఇచ్చిపుచ్చుకుని సంబరాలు చేసుకున్నారు. గురువారం తెల్లవారుజామున సమ్మక్క పూజారులు పూజా సామగ్రితో తిరిగి గుడికి వెళ్లారు.

కన్నెపల్లిలోని సారలమ్మ గుడివద్ద

మండమెలిగే పండుగను కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట సారలమ్మ ఆలయంతోపాటు అమ్మవారి వస్త్రాలు, పూజా సామగ్రిని శుద్ధి చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి కాక సారయ్యతోపాటు సారలమ్మ పూజారులు కాక కిరణ్ పలువురు గ్రామానికి ప్రత్యేక పూజలు చేసి ద్వారబంధాలు వేశారు. డోలు వాయిద్యాలు, బుర్రకొమ్ముల శబ్దాలతో సారలమ్మ వద్దకు చేరుకుని విద్యుద్దీపాలు ఆర్పివేసి రహస్య పూజలు నిర్వహించారు. రాత్రంతా గద్దెల ప్రాంగణంలో పూజలు చేసి పూజారులు శాక ఇచ్చిపుచ్చుకుని సంబరాలు జరుపుకున్నారు. వీరు కూడా గురువారం తెల్లవారుజామున కన్నెపల్లి సారలమ్మ గుడికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రాముఖ్యం కలిగిన నాగులమ్మ

మేడారంలోని వనదేవతల గద్దెలకు బయటకు వెళ్లే దారి వద్ద ఉన్న నాగులమ్మ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాజాతరలో ఎవరికి విషపురుగులు కాటువేయకుండా ఉండాలని నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవతకు పసుపు, కుంకుమలు సమర్పించి దీపదూప నైవేద్యాలు సమర్పిస్తారు.. అయితే ఈ కార్యక్రమం తల్లుల గుడి నుంచి గద్దెలకు చేరుకునే సమయానికి ముందుగా చేస్తారు. దీంతో మేడారంలో ఎవరికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని పూజారుల నమ్మకం.

మంత్రి సీతక్క హాజరు

మండెమెలిగే పండుగలో మంత్రి సీతక్క బుధవారం రాత్రి హాజరయ్యారు. ఆదివాసీ పూజారులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీజ, ఎస్పీ శబరీశ్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, డీఎస్పీ రవీందర్ తదితరులు ఉన్నారు.



సారలమ్మ దేవాలయంలో పూజా సామగ్రి శుద్ధి



కన్నెపల్లిలో సారలమ్మ దేవాలయం శుద్ధి అనంతరం వెళ్తున్న వడ్డెలు



పూజారి మునీందర్ నుంచి సమ్మక్క గుడికి పూజా సామగ్రిని తీసుకెళ్తున్న ప్రధాన పూజారి కృష్ణ తదితరులు



అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల సందడి

భక్తజన.. మేడారం

మేడారం, ఫిబ్రవరి 14: వనదేవతలను దర్శించుకోవడానికి మేడారానికి భక్తులు బుధవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాజాతరకు ముందస్తుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లగా చూడాలని, తమ కోరికలు తీర్చాలని తల్లులను వేడుకున్నారు. గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసి పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, బెల్లం, ముడుపులు సమర్పించారు. వనదేవతలకు జేజేలు, శివసత్తుల పూనకాలు, సన్నాయి వాయిద్యాలతో మేడారం పరిసరాలన్నీ హోరెత్తాయి. బుధవారం సుమారు 50 వేల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని ఈవో రాజేంద్రం తెలిపారు. మేడారం తరలివచ్చిన భక్తులు తాత్కాలికంగా ఏర్పాటైన దుకాణాల్లో కొనుగోళ్లు చేస్తూ సందడి చేశారు.


నేడు ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరుకానున్న మంత్రులు సురేఖ, సీతక్క

మేడారం, ఫిబ్రవరి 14: మేడారం మహాజాతర సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరుకానున్నారు. చైర్మన్‌గా అర్రెం లచ్చుతోపాటు 14 మంది డైరెక్టర్లు ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ సంఘాల నేతలు అధిక సంఖ్యలో తరలిరావాలని లచ్చు నాయక్ కోరారు.

ఆదివాసీల సంక్షేమానికి కృషి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



నాయకపోడ్ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 14: ఆదివాసీల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం గట్టమ్మ ఎదురుపిల్ల ఉత్సవం జరిగింది. సాయంత్రం ఆదివాసీ నాయకపోడు సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీతక్క హాజరయ్యారు. గట్టమ్మను దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ.. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆదివాసీలు చైతన్యవంతులు కావాలన్నారు. ఆదివాసీల ఇలవేల్పులకు గుర్తింపు వచ్చేలా సహకారం అందిస్తానన్నారు. మేడారం మహాజాతర తర్వాత ప్రణాళిక రూపొందించి ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపడతామని అన్నారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, కూన దయానందసామి, కొత్త సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో
రెండు దూడల మృతి

కాటారం, ఫిబ్రవరి 14: మండలంలోని కొత్తపల్లిలో ఊరకుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. పశువులపై దాడి చేసి చంపేస్తూ పిల్లలను గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బుధవారం ఊరకుక్కల దాడిలో మాధవరెడ్డి అనే రైతుకు చెందిన రెండు గేదె దూడలు మృతి చెందాయి. దూడలను చంపి తిన్నాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల పలువురి లేగ, గేదెదూడలు సైతం కుక్కల దాడిలో మృతి చెందాయి. చిన్నపిల్లలు రోడ్డు పక్కన ఆడుకోవడానికి భయపడుతున్నారు. పిల్లలను సైతం గాయపర్చిన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. ఊరకుక్కల బారి నుంచి పశువులు, పిల్లలను రక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మారని సారు తీరు..

మేడిగడ్డ బ్యారేజీ ఇంజనీరు అధికారిపై సర్వత్రా విమర్శలు

మహదేవపూర్ రూరల్, ఫిబ్రవరి 14 : కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో రామగుండం ఈఎన్సీ నల్ల వెంకటేశ్వర్లుపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంది. ఆయన్ను తొలగిస్తూ ఉత్తర్వులు వెల్లడించగా అదే శాఖలో పనిచేస్తూ మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సమయంలో బ్లాక్-7కు బాధ్యత వహించిన ఇంజనీరుపై చర్యలు ఎందుకు లేవనే ప్రశ్నలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికారి గతంలో నాలుగ సార్లు సస్పెన్షన్‌కు గురైన సందర్భాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభంకావడంతో మేడిగడ్డ బ్యారేజీకి డీఈఈగా మళ్లీ ఆయన్ను విధుల్లోకి తీసుకున్నారు. బ్యారేజీలో కుంగుబాటుకు గురైన బ్లాక్-7 పనులు ఈ అధికారి పర్యవేక్షణలోనే జరిగాయి. బ్యారేజీ పనులు జరుగుతున్న సమయంలోనూ మరోమారు ఈ అధికారిని సస్పెండ్ చేయగా ఆరు నెలలపాటు విధులకు దూరంగా ఉన్నారు. మళ్లీ సస్పెన్షన్‌కు గురైన అయన్ను కొద్ది రోజుల వ్యవధిలోనే విధుల్లోకి తీసుకోవడం, ఆవెంటనే డీఈఈ పైస్థాయి అధికారిగా ప్రమోషన్ కల్పించడంతో సహచర ఇంజనీర్లతో పాటు కింది స్థాయి ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తప్పు ఉన్న లేకున్నా తమకు ఆయన తరుచూ మెమోలు, షోకాజు నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేసే వారని అక్కడ పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. ఈక్రమంలోనే బ్యారేజీలో పనిచేసే పలువురు ఇంజనీర్లు ఆ అధికారి తీరు ఇబ్బందిగా ఉందని అప్పటి ఈఎన్సీ జనరల్ మురళీధర్‌రావుకు ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం. దీంతో కొద్ది రోజులాటు మామూలుగానే ఉన్నా మళ్లీ తన ప్రాబల్యాన్ని చాటేందుకు ఆయన ప్రయత్నాలు చేశారని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తొలగించిన రామగుండం ఈఎన్సీకి ఈ అధికారి నమ్మిన బంటుగా వ్యవరించేవారని తెలిసింది. బ్యారేజీలోని బ్లాక్-7 పనులు జరుగుతున్న సమయంలో ఆ ప్రాంతంలో పర్యవేక్షించలేదని, మహారాష్ట్ర వైపు జరిగే భూసేకరణలోనే ఎక్కువగా పాల్గొనేవారని ఆరోపణలు ఉన్నాయి. అయితే.. ఈఎన్సీ నల్ల వెంకటేశ్వర్లును ప్రభుత్వం విధుల నుంచి తప్పించడంలో సబబే అని మహదేవపూర్ సబ్‌డివిజన్ పరిధిలో పనిచేసే ఇంజనీర్లు, ఉద్యోగులు అభిప్రాయ'పడుతున్నారు. ఆయనకు తక్కువేం కాదన్నట్లు వ్యవహరించిన అధికారిపైన చర్యలు ఉంటాయా.. లేదా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమ వుతున్నాయి.

ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన తప్పిదాలను ఈఎన్సీతోపాటు ఈ అధికారి సహచర ఇంజనీర్లు, కిందిస్థాయి అధికారులకు అంటగట్టేవారని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు చేసింది చాలదన్నట్లు ప్రస్తుత ప్రభుత్వం ఈ బ్యారేజీపై ప్రత్యేక దృష్టిసారించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా తనిఖీలు చేపడుతుండటంతో అందులో దొర్లే తప్పిదాలను ఆయనతోపాటు సహచర ఇంజనీర్లను, సిబ్బంది ఫ్రేమ్ చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం విధుల్లో ఉన్న ఆ అధికారికి ఎవరూ ఫోన్ చేసినా స్పందించరనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

వైభవంగా గట్టమ్మ ఎదురుపిల్ల పండుగ

14 లక్ష్మీదేవరలతో తరలివెళ్లిన పూజారులు

ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పణ

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 14: మేడారం సమ్మక్క, సారలమ్మ మహాజాతరను పురస్కరించుకుని ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లికి ఆదివాసీ నాయకపోడ్‌లు బుధవారం ఎదురుపిల్ల పండుగను వైభవంగా నిర్వహించారు. ఆదివాసీ సంప్రదాయాల నడుమ డోలు వాయిద్యాలతో కుల దైవాలైన లక్ష్మీదేవరలతో నృత్యాలు చేస్తూ ములుగు పట్టణం నుంచి గట్టమ్మతల్లి ఆలయం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా మొదటి మొక్కును తల్లి గట్టమ్మకు నాయకపోడ్ పూజారులు బోనాలతో నైవేద్యం సమర్పించి తీర్చుకున్నారు. ములుగు జిల్లాలోని రొయ్యూరు, సింగారం, బూర్గుపేట, చల్వాయి, పత్తిపల్లి, వెంకటాపూర్, సీతారామపురం, ఏటూరునాగారం, కమలాపూర్, వీరాపూర్, ముప్పనపల్లి, కడేకల్, తదితర గ్రామాల నుంచి నాయకపోడ్‌లు లక్ష్మీదేవరలతో తరలివచ్చారు. ములుగులో డీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్ నుంచి భారీ ర్యాలీగా గట్టమ్మతల్లి దేవాలయం వద్దకు తరలివెళ్లి 14లక్ష్మీదేవరలను ప్రత్యేకంగా అలంకరించి సంప్రదాయ పద్ధతుల్లో అమ్మ వారిని కొలిచారు.

గట్టమ్మకు యాట మొక్కులు

నాయకపోడ్ మహిళలు ములుగు నుంచి గట్టమ్మతల్లి దేవాలయం వరకు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన 70 బోనాలతో తరలివెళ్లి తల్లికి నైవేద్యాన్ని సమర్పించారు. ప్రధాన పూజారి కొత్త సదయ్య ఆధ్వర్యంలో పూజా సామగ్రిని వెదురుబుట్టలో



ములుగు నుంచి గట్టమ్మ దేవాలయం వరకు నాయకపోడ్‌ల ర్యాలీ

తీసుకెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారె, గాజులు సమర్పించి ఒడిబియ్యం పోశారు. ఎదురుపిల్ల పండుగ సందర్భంగా యాటపోతులతో మొక్కులు సమర్పించుకున్నారు. అంతకుముందు దేవాలయం పక్కన ఉన్న సమ్మక్క, సారలమ్మల గద్దెల వద్ద సమీపంలో ఉన్న అడవుల నుంచి తీసుకొచ్చిన కంకవనాన్ని ప్రతిష్ఠించారు. ఈవేడుకకు వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసీ సేవాసంఘం, నాయకపోడ్ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వేడుకల్లో ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన దయానందస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జైలర్ కూన ఆనంద్, రాష్ట్ర నాయకుడు పసుల బుచ్చయ్య, జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, నాయకులు గంటమూరి భాగ్యలక్ష్మి, గొట్టెం భూమయ్య, మందపల్లి భాస్కర్, దబ్బ శ్రీను, బత్తులు లక్ష్మి, సారంగం, పాలెం యాదగిరి, కోట నర్సింహం, చిర్ర రాజేందర్, కూన శివరాం, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎదురుపిల్ల పండుగ సందర్భంగా స్థానిక సీఐ మేకల రంజిత్‌కుమార్, ఎస్సై వెంకటేశ్వర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ర్యాలీలో లక్ష్మీదేవరలతో నృత్యం చేస్తున్న నాయకపోడ్‌లు



సమ్మక్క-సారలమ్మల గద్దెలకు కంకవనాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్న ప్రధాన పూజారి సదయ్య

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 14: విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన సంఘటన ములుగు మండలంలోని శివతండాలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని బానోతు తారకమ్మ(59) రాత్రి 9 గంటల సమయంలో తన ఇంట్లో ఫ్యాన్ స్విచ్ ఆన్ చేయగా విద్యుత్ ప్రసారం జరిగి అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.



తారకమ్మ (ఫైల్)

సమ్మెను విజయవంతం చేయాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 14 : ఈనెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. దావూద్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవిరణలో బుధవారం సమ్మె పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలోజు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిటమట రమేష్, కార్మికులు ఎంపెల్లి మురళి, నాయిని కృష్ణ, గోగు మల్లయ్య, డి.చిన్న, వి.కృష్ణ, వి.విల్లయ్య, డి. రాంబాబు, వి. సుధాకర్, వెంకన్న, జీపీ కార్మికులు, రీక్షా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం : కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 14: ఉద్యోగులకు బదిలీలు సహజమని కలెక్టర్ భవేష్ మిశ్రా అభిప్రాయపడ్డారు. విధులు నిర్వర్తించిన చోట ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. బదిలీపై వెళ్తున్న డీపీవో ఆశాలత, డీఆర్డీవో పురుషోత్తం, డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలను కలెక్టర్ సన్మానించారు. సమీకృత కలెక్టరేట్ బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ పనిచేసినా పేదల అభ్యున్నతి కోసమే పాటుపడాలన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పనిచేయాలన్నారు. బదిలీపై వెళ్తున్న అధికారుల సహకారంతో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించామన్నారు. ఎన్నడూ లేని విధంగా రెండేళ్లకాలంలో వచ్చిన వరదలను తట్టుకొని వీలైనంత మేరకు ప్రజలను రక్షించమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీవో శామ్యూల్, డీపీఆర్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న డీపీవో ఆశాలతను సన్మానిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు

కారును ఢీకొన్న లారీ

కాటారం, ఫిబ్రవరి 14: ఆగి ఉన్న కారును లారీ ఢీకొన్న సంఘటన మండలంలోని 353(సీ)పై మేడిపల్లి సమీపంలోని టోల్‌గేట్ వద్ద మంగళవారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లికి చెందిన శ్రావణ్, తన మిత్రులు, బంధువులతో కలిసి కారులో మేడారం వెళ్లి ఇంటికి తిరిగివస్తున్నాడు. మేడిపల్లి సమీపంలోని టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జాం కావడంతో శ్రావణ్ కారును ఆపేశాడు. ఇంతలో వెనక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ బ్రేకులు పడకపోవడంతో కారును బలంగా ఢీకొట్టాడు. దీంతో ముందున్న మరో లారీని కారు ఢీకొని నుజ్జునుజ్జైంది. కారులో ఉన్న నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి. శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

నేడు గ్రామీణ బ్యాంకు ప్రారంభం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 14: మండలంలోని మొట్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖను గురు వారం ప్రారంభించనున్నట్లు మేనే జర్ దిలీప్‌కు మార్ బుధవారం తెలిపారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ, ప్రాంతీయ మేనేజర్ ధముక ప్రభుదాస్, ఎస్ఎంవో వేమూరి సాయికృష్ణ, ఎస్ఎంటీ బి.పి.రాజు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు సన్మానం

కాటారం, ఫిబ్రవరి 14: కులాంతర వివాహాలు చేసుకున్న జంటలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ చేతుల మీదుగా సత్కరించారు. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. -

పుల్వామా జవాన్లకు నివాళి

మంగపేట, ఫిబ్రవరి 14: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు మండల కేంద్రంలోని జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళి అర్పించారు. ట్రస్టు చైర్మన్ కోడెల నరేష్, వైస్ చైర్మన్ పుల్లంశెట్టి అజయ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, కార్యదర్శి ఎ.సతీష్, సభ్యులు బల్లా రోహిత్, ఇంతియాజ్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘాన్ని విస్మరించడం తగదు

జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి

తాడ్వాయి, ఫిబ్రవరి 14: నిత్యం ఆదివాసీల సమస్యల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘాన్ని మేడారం మహాజాతర సమయంలో విస్మరించడం ప్రభుత్వానికి తగదని సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సంఘం సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ గిరిజన సంఘం క్రమశిక్షణ కలిగి సంఘమని, అలాంటి సంఘం నాయకులను ఆదివాసీ సంఘాల సమావేశాలకు పిలువకపోవడం ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని అన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరలో సేవలందించడానికి ముందుకు వచ్చిన వలంటీర్లను వద్దనడం సరికాదని అన్నారు. ఈసమావేశంలో నాయకులు కొటెం కృష్ణారావు, అల్లెం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దారుణ హత్య

(5వ పేజీ తరువాయి)

అనుచిత పోస్టులు పెట్టడం ప్రారంభించాడు. మరోవైపు రమ్యను ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంచారు. అయితే రంగశాయిపేటలో బొడ్రాయి వేడుకలకు రమ్య తిరిగి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ మంగళవారం రాత్రి అత్తారింటికి వెళ్లగా వారు శ్రీనివాస్‌తో గొడవ పడ్డారు. అది ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో శ్రీనివాస్‌పై భార్య, అత్త, మామ, బావమరిది నలుగురు కలిసి కళ్లల్లో కారం చల్లి, బండరాయితో తలపై బలంగా మోదారు. శ్రీనివాస్ కుప్పకూలడంతో.. ఇదే అదునుగా భావించి మెడకు తాడు బిగించి లాగడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.

విషయం తెలుసుకున్న మిల్స్‌కాలనీ సీఐ పి.మల్లయ్య, ఎస్సై వెంకన్న బుధవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అల్లుడిని హత్య చేసిన మామ రమేష్, అత్త విజయ, భార్య రమ, బావమరిది అఖిల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్టు తెలుస్తోంది. కాగా, శ్రీనివాస్ తండ్రి వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి కల్యాణం

కాటారం, ఫిబ్రవరి 14: మండలంలోని చింతకానిలో శ్రీ భూనీళాసమేత చెన్నకేశవస్వామి కల్యాణం బుధవారం కనుల పండువగా జరిగింది. స్వయంభువుగా వెలిసిన శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రతి ఏటా వసంత పంచమి రోజు ఈ మహోత్సవాన్ని జరపడం ఆనవాయితీ. రెండు రోజులపాటు సాగిన కల్యాణ మహోత్సవాలు మొదటి రోజున స్వస్తి పుణ్యాహవచనం, ధ్వజారోహణంతో మొదలైంది. స్వామి, అమ్మ వార్ల ఉత్సవవిగ్రహాలను ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు శేషగిరిరావు-రాణి, నర్సింగరావు-శశిరేఖ దంపతులు, ఉత్సవకమిటీ సభ్యుడు గడ్డం రాజు-తిరుమల దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అనంతుల శ్రీనివాస్, నిడిగొండ రవితో పాటు ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎంపీటీసీ విజయారెడ్డి, మాజీ సర్పంచులు ఫిరోజ్‌ఖాన్, మండల లక్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, వేదపండితులు సాలగ్రాం రాజబాపుశర్మ, దహగాం కృష్ణమూర్తి, లోకె సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



ఉత్సవ మూర్తులు

బొగ్గు ఉత్పత్తికి కార్మికులు సహకరించాలి

● సింగరేణి జీఎం శ్రీనివాసరావు

కాకతీయఖని, ఫిబ్రవరి 14: వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 16న చేపట్టనున్న సమ్మెకు సింగరేణి సంస్థకు ఎలాంటి సంబంధం లేదని జీఎం బళ్లారి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు విధులకు హాజరై బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఆర్‌ఎస్పీ అరెస్టును ఖండించాలి : బీఎస్పీ

గోవిందరావుపేట, ఫిబ్రవరి 14: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్ల నియోజకవర్గంలోని జన్వాడ గ్రామంలో క్రిస్టియన్, మైనారిటీ, దళితులపై ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దాడిచేస్తే బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయడం సరికాదని విమర్శించారు. దళితులపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని దుయ్యబట్టారు. దోషులను ఇప్పటి వరకు అరెస్టు చేయకుండా చోద్యం చూస్తున్న ప్రభుత్వ తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కోగిల అజయ్‌కుమార్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సంగి సందీప్, నాయకులు శివ, గడ్డం ప్రవీణ్, ఇల్లందుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

కాటారం, ఫిబ్రవరి 14: శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ 18వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నేతృత్వంలో వేదపండితుల ఆధ్వర్యంలో వేడుకలు కనుల పండువగా జరిగాయి. మహా రుద్రాభిషేకం, భస్మాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వసంతపంచమిని పురస్కరించుకుని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.



సరస్వతీమాత వద్ద పూజలు చేస్తున్న పండితుడు

జిల్లా స్థాయి డ్రామా పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

వాజేడు, ఫిబ్రవరి 14: ఇటీవల ములుగు జిల్లా స్థాయి అంగ్ల డ్రామా పోటీలు గోవిందరావుపేట మండలం చల్వాయిలో జరగ్గా మండలం లోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులుప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విశ్వేశ్వర్‌రావు విద్యార్థినులు ఎట్టి బ్లెస్సీ, కొడిపె అమృత వర్షిణి, లొట్టపిట్టల శ్రీవిష్ణు, అంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిబాబును అభినందించారు.



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అధికారులు

బస్టాప్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మంగపేట, ఫిబ్రవరి 14: మేడారం మహా జాతర జరనున్న దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం బస్టాప్ ఏర్పాటుకు మంగపేట గంపోనిగూడెంలోని రైతువేదిక వద్ద భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ తాత్కాలిక బస్టాప్‌ను ఏర్పాటు చేసేందుకు తహసీల్దార్ వై.వీరస్వామి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈనెల 18 నుంచి జాతర పూర్తయ్యే వరకు మేడారానికి బస్ సర్వీసులను నడపనున్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సర్వీసులు నడపనున్నారు. తహసీల్దార్ వెంట వ్యవసాయ శాఖ మండల అధికారి నేదునూరి చేరాలు, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ ఏసుపాదం, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఉన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర సందడి

కాటారం, ఫిబ్రవరి 14: మండలంలో బుధవారం సమ్మక్క, సారలమ్మ జాతర సందడి నెలకొంది. వివిధ గ్రామాల్లో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గద్దెలకు రంగులు వేసి ఆ ప్రాంతమంతా శుభ్రం చేసి జాతరకు భక్తులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని గంగారం రేగులగూడెం, పోతుల్వాయి, దేవరాంపల్లి, వీరాపూర్, మేడిపల్లి, చింతకాని తదితర గ్రామాల్లో నిర్వాహకులు, భక్తులు అడవికి వెళ్లి తల్లులకు ప్రతీకగా చెప్పుకునే కంకవనాన్ని తెచ్చి డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య సారలమ్మ గద్దెపై ప్రతిష్ఠించారు. మేడారం మహాజాతర ఉన్న ఏడాది అక్కడికి వెళ్లే భక్తులు జాతరకు ముందు వారం గ్రామాల్లోనే జాతర నిర్వహించి ప్రజలంతా తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. మాఘ శుద్ధ పూర్ణిమ ముందు వచ్చే బుధ, గురువారాల్లోనే జాతర జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యంతో పాటు కానుకలతో మొక్కులు చెల్లించుకున్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

టేకుమట్ల, ఫిబ్రవరి 14: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్-1లో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి పురస్కరించుకొని సరస్వతీదేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, అంగనీవాడీ టీచర్ విజయ, ఆశ కార్యకర్త రమ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాండం తొలిచే పురుగు

ములుగు కలెక్టరేట్, ఫిబ్రవరి 14: యాసంగి వరిపంటలో కాండం తొలిచే పురుగు పిలకదశలో ఉధృతి ఎక్కువగా ఉందని, రైతులు ముందస్తుగా గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం. సంతోష్ అన్నారు. బుధవారం ఆయన ములుగు మండలంలోని బండారుపల్లి, ములుగు శివారుల్లోని వరిపంట పొలాలను సందర్శించారు. పురుగు ఉధృతి గమనించడానికి లైట్‌ట్రాప్స్ లేదా లింగాకర్షణ బుట్టలు అమర్చుకుని రెక్కల పురుగుపై నిఘా పెట్టాలన్నారు. పిలకదశలో ఎకరాకు మూడు లింగాకర్షక బుట్టలు పెట్టి వారానికి 25-30 పురుగులు పడినప్పుడు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు వేసుకోవాలని, ఒకవేళ నారుమడి దశలో వేయకపోతే వరి 15రోజులు ఉన్న పిలకదశలో కార్బోఫ్యూరాన్ గుళికలు పదికిలోలు లేదా కార్టాపైడ్రోక్లోరైడ్ 8కిలోలు లేదా 20-25కిలోల ఇసుకలో కలిపి బురదపదనులో చల్లుకోవాలన్నారు. మొగిపురుగు నివారణకు సిఫ్రారసు ఇతర 10జీ లేదా సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు గమనించాలని సూచించారు. గత రెండేళ్లనుంచి పురుగు ఉధృతి అధికంగా ఆశించి నష్టపరుస్తుందని, వరిపంట చిరంపొట్టదశలో రెక్కల పురుగు ఉన్నట్లయితే కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం ఎస్పీ 21గ్రాములు ఎకరాకు లేదా ఎకరాకు క్లోరాంట్రానిలిప్రోల్ మూడు మిల్లీలీటర్లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని ఆయన సూచించారు. ఈసందర్శనలో ఆయనవెంట విస్తీర్ణ అధికారి ఎం.దీపక్, రైతులు ఉన్నారు.

భర్త ఇంటి వద్ద భార్య నిరసన

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఫిబ్రవరి 14: కాపురానికి తీసుకెళ్లడం లేదని ఓ మహిళ భర్త ఇంటి వద్ద నిరసనకు దిగింది. భూపాలపల్లి పట్టణ పరిధి మంజూర్‌నగర్‌లో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండల కేంద్రానికి చెందిన లక్ష్మీప్రసన్న మంజూర్‌నగర్‌కు చెందిన పెండ్యాల నవీన్‌కుమార్‌తో 2020లో వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. భార్యపై అనుమానం పెంచుకున్న నవీన్‌కుమార్ ఆమెను కాపురానికి తీసుకెళ్లడం లేదు. పెద్దల సమక్షంలో పంచాయితీ జరిగినా అతడిలో మార్పు రాలేదు. దీంతో భర్త ఇంటి వద్ద లక్ష్మీప్రసన్న బైఠాయించి ఆందోళనకు దిగింది. విషయం తెలుసుకున్న భూపాలపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆమెతో మాట్లాడారు. ఈ క్రమంలో భర్తపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.